# కొత్త రచయితలు

"ప్రేమ ఉత్త మాటల దండ
మిత్రులే నిజమైన అండ"

సారీరా! నేను మీతో ఏకీభవించలేక పోతున్నాను. మిత్రులు నిజమైన అండే కావచ్చు. కానీ ప్రేమ ఉత్త మాటల దండ అంటే మాత్రం నేనొప్పుకోను. ప్రేమించి పెళ్ళి చేసుకుంటే కట్నం డబ్బు పోతుందేమోనని డబ్బు కోసం ఆశపడే మీకేం తెలుసురా ప్రేమ గురించి...ప్రేమనేది మనిషికి దేవుడిచ్చిన వరంరా" ఫ్రెండ్స్ అభిప్రాయానికి నేనడ్డుచెప్పాను.

"అవి సినిమా డైలాగ్స్ కానీ మేము చెప్పేదిజీవిత సత్యాలు. ఒక్కొక్క అనుభవమూ ఒక్కొక్క గుణపాఠమయింది మాకు. ఒకప్పుడు మేము కూడా నీలాగా ప్రకృతిని ఆరాధించాం. ప్రేమను ప్రేమించాం. అందాన్ని ఆహ్వానించాం. ప్రియురాలి ప్రేమ కోసం క్లాసులు ఎగుర గొట్టాం. నక్షత్రాలు లెక్కపెట్టాం. వాళ్ళ ఇంటి చుట్టూ ప్రదక్షిణాలు చేసాం. కానీ చివరకు మిగిలిందేమిటి పెళ్ళి పందిట్లో చీదరింపు. ప్రజల్లో చెడ్డపేరు. ఆడదాని మనసు ఏ క్షణంలో ఎలా మారుతుందో చెప్పలేంరా. అందుకే ముందు జాగ్రత్తగా హెచ్చరిస్తున్నాం. ఎవర్నీ ప్రేమించొద్దు" చెప్పారు శంకరాశోకులు.

"నో ప్రేమ గొప్పతనం ప్రేమించే మనస్సుకే తెలుస్తుంది. మీలాంటి వాళ్ళకు తెలీదు. ప్రేమ ఉత్త మాటల దండ కాదని రుజువు చేస్తాను. ఆర్నెల్లలోగా నాకు నచ్చిన అమ్మాయిని ప్రేమించి ఆ అమ్మాయినే పెళ్ళి చేసుకుని మీ కళ్ళు తెరిపిస్తాను. ప్రేమ గొప్పతనం ఊరంతా చాటిస్తాను"

"ఛాలెంజ్"

"ఓ.కె."

"ఓడిపోతే"

"నెవర్." అలా ఆ రోజు నాకు మా ఫ్రెండ్స్ అశోక్, శంకర్‌లకు మధ్య జరిగిన సంభాషణ ముగిశాక ముగ్గురమూ కలిసి వేట కోసం బయల్దేరాము.

* * *

మా రూము బయట పొరకతో కసువు ఊడ్చుతున్న శబ్దంతో నిద్రలేచి టైము చూశా. 7 గంటలైంది. శంకరాశోకులు ఇద్దరూ ఇంకా నిద్ర పోతూనే వున్నారు. నేను చొక్కా తగిలించుకుని బిందె చేత పట్టుకుని నీళ్ళ కోసం బోర్ దగ్గరకు బయల్దేరి తలుపు తీసి బయటకు వచ్చాను.

రయ్యిమంటూ వచ్చి నా మీదపడి నన్ను పూర్తిగా తడిపేశాయి కళ్ళాపి నీళ్ళు. అసలే చలికాలం – అందులో చల్లనీళ్ళు పడేసరికి చలికి వణికిపోతూ ప్రక్కకు తిరిగి చూశా. కోటి సూర్య కిరణాల వెలుగు కన్నులలో—ఆనందమైన అలజడి గుండెలలో—చిరు దరహాసం పెదవులపై—అక్కడ మేమిరువురమేకాక మిగతా వారు వున్నందులకు కోపం ముక్కుపై—స్పందించిన మనస్సు— మైమరచిన తనువు ఏకమై ఎగిరి ఊహాలోకాల్లో విహరిస్తుండగా అంతవరకూ నా మీద కళ్ళాపి నీళ్ళు చల్లి బెదురు చూపులు చూస్తున్న ఆ అమ్మాయి లోనికి వెళ్ళటం, మా రూము ఓనరమ్మ ముగ్గువేయటం కోసం బైటికి రావడం, ఆమెను చూసిన నేను సైలెంటుగా లోనికి వెళ్ళడం అన్నీ ఒకేసారి జరిగిపోయాయి. మళ్ళీ చొక్కా మార్చుకుని బోర్ దగ్గరకు వెళ్ళా. మళ్ళీ ఆ అమ్మాయి నీళ్ళ కోసం వస్తోంది. ఆమె నడకలోని ప్రత్యేకత నా చూపును దాటిపోలేదు. అక్కడ ఇంకెవరూ లేరు. మేమిరువురమే 'ఏమి అందంరా' అని అనుకోకుండా వుండలేకపోయాను. ఆమెను చూస్తూనే అంత అందంగా వుంది. ఆమె వస్తూనే "సారీ" చెప్పింది. నేను "థాంక్స్" అన్నాను.

"ఎందుకు మీరు థాంక్స్ అంటున్నారు" నవ్వుతూ అడిగింది.

"మీరెందుకు సారీ చెబుతున్నారు" ఎదురు ప్రశ్న వేశాను.

"చూసుకోకుండా అనవసరంగా మీమీద నీళ్ళు చల్లాను. అందుకే సారీ చెబుతున్నాను" బాధగా అంది.

"పర్వాలేదులెండి. నా పని మీరు చేసి నాకు శ్రమను తగ్గించినందుకు థాంక్స్ చెబుతున్నాను"

"అంటే మా పిన్ని..." నా మాటలను అర్థం చేసుకున్నందుకు మనసులోనే అభినందించాను.

"మా రూము ఓనరమ్మ మీకు పిన్ని అన్న మాట. ఆమె అలాంటిదేం చెయ్యదు. మా రూములో వున్న ముగ్గురమే రోజుకు ఒక్కళ్ళ చొప్పున పనిచేస్తుంటాం. ఈ రోజు నా శ్రమను తగ్గించేందుకే మీరు ఇక్కడకు వచ్చినట్టున్నారు. థాంక్స్. బైదిబై మీకు బుక్స్ అంటే ఇష్టమేనా. నాకు మాత్రం భలే ఇంట్రెస్ట్ బుక్స్ అంటే..." ఆమెను మాటల్లోకి దించే ప్రయత్నం చేసాను.

"నాక్కూడా చాలా ఇంట్రెస్ట్" అంది నవ్వుతూ.

"థాంక్యూ" అంటూ తదేకంగా ఆమెనే చూడటం బాగోదని చూపును ప్రక్కకు తిప్పాను.

"ఎందుకు" అర్థం కానట్టు అడిగింది.

"ఇద్దరంటికే గ్రూపుకు చెందిన వాళ్ళం గనుక

## పడవ ప్రయాణం

అల్చిప్పలూ, తిమింగలాలూ
అన్నీ కలసి కౌగలించుకొని పడుకున్న
సైను సముద్రంలో
నా పడవ పయనిస్తూనే ఉంటుంది.
మనసు పొరల్లో మమతల ఊట
నీటిపుట్ట నవ్వుల తోటై
కనురెప్పల దొప్పల్లోకి దూకి
జ్వాలా తోరణాల్లా జారుతుంది.
మనసు మహా గంధపు చెట్టును
పాములాంటి నిస్పృహయత పెనవేసుకుంటుంది.
తీరని కోరికల తెరచాప కట్టుకొని
కలల తీరాల వెంట కదిలిపోతూనే ఉంటుంది.
ఆకాశపు హోరీడ్ని ఆలింగనం చేస్తూ
దిక్కుల పావురాలతో దాగుడు మూతలాడుతూ
వెన్నెల్లో కన్నీటి సంతకాలు చేస్తూ
నీటిలా కన్పించే బండలకు సలాములు చేస్తూ
నిరంతరం నడిసంద్రంలోనే నా పయనం!
రూపాయల రెక్కలు తగిలించుకొని
ఆ బలాన్నే ఊపిరిగా ఉప్పెనగా
ఢీకొంటున్న తుఫాను నౌకలకు
అణుమాత్రమైనా భయపడకుండా
నిరంతరం నడిసంద్రంలోనే నా పయనం.

—చిల్లర భవానీదేవి

# ప్రేమకు ఒకరు – పెళ్ళికి ఒకరు

—జి. లక్ష్మీనారాయణరె



అవుమా మీ పేరు''

''శాంతి''

''ఈ రోజు ఉదయమే అందమైన మీ ముఖం చూశాము. కాబట్టి ఈ రోజంతా ప్రశాంతంగా వుంటాము''

''ఇంతకీ మీ గురించేం చెప్పరా'' విష్టారం అంది.

''అయ్యో అదేం మాట'' కార్తీక్ ఇంట సెకండియర్ H.E.C. మరి మీరేం చ వుతున్నారు''

''ఇంటర్ సెకండియరే H.E.C.వే. అనం పూర్‌లో మా పిన్ని దగ్గరకు నిన్ననే వచ్చింది

''మనిద్దరం ఈ రోజు ఇలా కలుసుకున్న దుకు నాకు చాలా ఆనందంగా వుంది'' అన్నాన

''నాకు మాత్రం చాలా బాధగా వుంది' అంది.

'ఎందుకు' ఏమన్నా తప్పుగా మాట్లాడా: మోనని ఆందోళన పడుతూ అడిగాను.

''ఎవరో ముసల్ది నీళ్ళ కోసం వస్తూంది'' ఆవె రావడంతో మా సంభాషణ ముగిసింది.

* * *

''రేయ్ వెధవల్లారా లెండిరా'' అంటూ ఆనందంతో వాళ్ళిద్దరి మీదా నీళ్ళు చల్లాను. శంకర్,

అశోక్ నిద్ర లేచారు. ''ప్లీజ్ తిట్టొద్దు. మీకో గుడ్ న్యూస్. ఈ రోజు మన ముగ్గురి టిఫిన్ ఖర్చు నాదే''

''సరేలే విషయమేమిటో ఏడ్వు'' అన్నాడు శంకర్.

''ఏడవటం కాదురా వెధవా. ఆనందం. మన ఓనర్ వాళ్ళింట్లో ఓ అమ్మాయి వుంది. నిన్ననే ఇక్కడకు వచ్చింది. ఈ రోజు ఉదయమే నాపై నీళ్ళు చల్లింది'' అంటూ మొత్తం వివరంగా చెప్పాను.

''నిజంగా'' ఆశ్చర్యంగా అడిగాడు అశోక్.

''నిజంరా. అసలే ఓనర్ వాళ్ళకు సంబంధించిన అమ్మాయి. ఏమంటే ఏమవుతుందో అని జాగ్రత్తగా మాట్లాడాను. కానీ ఆ అమ్మాయి ఎన్నో సంవత్సరాల పరిచయమున్నట్టు ఎంతో క్లోజ్‌గా మాట్లాడుతుంటే నాకు ధైర్యం వచ్చేసింది. కొత్త పాత అన్న భేదం లేకుండా నా భయాన్ని పోగొట్టి క్లోజ్‌గా మాట్లాడిందిలే. ఇంకో విషయం–మన పందెం కోసం ఈమెనే ఎన్నుకున్నాను.

కోరమాండల్ సిమెంట్స్ లిమిటెడ్ వారి భీమ సిమెంట్

ఆర్నెల్లలోపు ఈమెనే పెళ్ళి చేసుకుంటాను" స్థిర నిర్ణయానికొచ్చేసినట్లుగా అన్నాను.

"ఫిగర్ ఎలా వుందిరా" ఆత్రుతగా ఇద్దరూ ఒకేసారి అడిగారు.

"నేను చెబుతూ వుంటాను. మీరే ఊహించుకోండి! చూస్తూనే కవ్వించే కళ్ళు, సన్నటి పెదవులు, చక్కని ముక్కు, లేత తమల పాకుల్లాంటి చెక్కిళ్ళు, హిమవత్ పర్వత శిఖరాలను గుర్తుకు తెచ్చే స్తన ద్వయం, రెండు పాలిండ్ల రాపిడికి మధ్యలో కనిపించని చిన్న లోయ, ఆ లోయలో తళుక్కున మెరుపు మెరిసే గోల్డ్ చెయిన్, సన్నని నున్నని నడుము, గుండ్రని నాభి, చెప్పులు లేని కాళ్ళతో భూమి మీద అడుగు పెడితే కందిపోతుందేమో అనేటంత సుకుమారమయిన పాదాలు, అవన్నీ కలసి బొబ్బిలి రాజాలోని దివ్యభారతిలాగా, ప్రేమ పావురాల్లోని భాగ్యశ్రీలాగా..." నేను ఇంకా చెబుతుండగానే మధ్యలోనే అడ్డుకున్నాడు అశోక్.

"కట్ కట్ సెన్సార్ కట్. బాబూ తమరు పెద్ద రచయితలా పోజులిస్తూ మరీ అంత పచ్చిగా వర్ణించాల్సిన అవసరం లేదు. మాకు అర్థమైపోయింది."

"ఉన్నది వున్నట్టు చెప్పాలా? లేదా మరి?" అన్నాను నేను.

* * *

ఓ రోజు ఆంధ్రజ్యోతి వీక్లీ తీసుకొచ్చి అందులో కొత్త రచయిత రాసిన 'ఆ కళ్ళు' అనే కథను చూపిస్తూ "ఇలాంటి లేడీస్ కూడా వుంటారా" అని అడిగింది. ఆ కథలో ఉద్యోగం లేని కారణంగా ప్రేమించిన వాన్ని కాక సొంత అన్నయ్య లాంటివాడు అని చెప్పిన అతన్నే ఆమె పెళ్ళి చేసుకుంటుంది. నేనప్పుడే అనుకున్నాను 'అలాంటి వారూ వుంటారా' అని అడిగింది అంటే ఈమె మాత్రం అలాంటిది కాదు అని. నేను ప్రేమలో విజయం పొందుతున్నట్లే అనుభూతి చెందాను.

"నువ్వయితే ఏం చేస్తావు" అని అడిగాను.

"ప్రేమించిన వాన్నే పెళ్ళి చేసుకుని హాయిగా ఎంజాయ్ చేస్తాను" అలా అంటున్నప్పుడు ఆమె కళ్ళలో నిజాయితీ కనిపించింది నాకు.

"నిన్ను చూస్తుంటే నాకో కొటేషన్ గుర్తొస్తూంది" ఆమె కన్నుల్లోకి చూస్తూ అన్నాను.

"చెప్పకుండా సస్పెన్స్ ఏమిటి" అంది విసుగు వటిస్తూ.

"పరిచయమనే మొక్కకు

అనురాగమనే నీరు పోస్తే

స్నేహమనే పూలు పూస్తుంది" నేను చెప్పాను.

"నీ కొటేషన్‌ను కాపీ కొట్టి అదే స్టైల్‌లో ఇంకో కొటేషన్ చెప్పనా స్నేహమనే మొక్కకు అనురాగమనే నీరు పోస్తే ప్రేమ అనే పూలు పూస్తుంది" అని చెప్పి నా వైపు చూసింది గర్వంగా.

"అంత చిన్న వయస్సులోనే ఇన్‌కంటాక్స్ కట్టి గిన్నిస్ బుక్ ఎక్కిన పాప పేరు"

"బేబి షామిలి"

"చిన్న వయస్సులోనే సంగీత దర్శకత్వం చేపట్టి పాత రికార్డు బద్దలు కొట్టి కొత్త రికార్డు సృష్టించి గిన్నిస్ బుక్ ఎక్కిందెవరు" మళ్ళీ నా ప్రశ్న.

"శ్రీలేఖ కీరవాణి చెల్లెలు"

"ఆంధ్రుల ఆహ్లాద రచయిత"

"మల్లాది వెంకటకృష్ణమూర్తి"

"ఓన్లీ రైటర్"

"యండమూరి"

"అబ్బా నాకన్నా ఫాస్ట్" అన్నాను. నిజంగా ఒకబ్బాయి ఒకమ్మాయి ప్రేమికులు కాకుండానే ప్రేమ కబుర్లు చెప్పుకోవడం...ఓహ్ రియల్లీ ఫెంటాస్టిక్.

* * *

ఆ రోజే సంక్రాంతి పండుగ. నా ఫ్రెండ్స్ ఇద్దరూ ఊళ్ళకెళ్ళిపోయారు. నేను మాత్రం అక్కడే వుండిపోయాను. స్నానం చేసి రెడీ అవుతున్నాను. ఇంతలో టక్ టక్ తలుపు శబ్దం. వెళ్ళి తలుపు తీశాను. చేతిలో పాయసం గిన్నెతో యల్లో కలర్ చీర కట్టుకుని తలస్నానం చేసి గాలికి వదిలిన కురులు. నిజం చెప్పాలంటే దివి నుండి భువికి దిగివచ్చిన దేవకన్యలాగా వుంది. పాయసం గిన్నె తీసుకుని సంక్రాంతి శుభాకాంక్షలతో గ్రీటింగ్ ఇచ్చి ఫైవ్ స్టార్ చాక్లెట్ నోటికందించాను. ఆ గ్రీటింగ్ లోపల "తాజ్ మహల్ అందమయినది. మన స్నేహం మధురమైనది" అనే కొటేషన్ చూసి కనుసైగలతోనే తన మనసులోని భావాన్ని తెలియపరచింది. ఆ రోజు వాళ్ళ పిన్ని వాళ్ళు సినిమా కెళ్ళారు. ఆమె మాత్రమే ఇంట్లో వుంది. టేప్ రికార్డులో పాట పెట్టి సౌండ్ పెంచింది. "చూశాను తొలి సారీ నీ చూపుల ప్రేమ వల్లరి నా మనసె నీ కోసము చేసిందిలే అల్లరి" సాజన్‌లోని పాటకు తెలుగు డబ్బింగ్ అది. తన మనసు లోని భావం ఈ విధంగా బయటపెడుతూందని నేనూ ప్రేమ చరిత్రలోని "నా ఊపిరి నువు శాంతీ నా నీడవు నువు శాంతి ఊహలాడే జీవితములో వెన్నెల గనువు రావే ఆ వసంతమునే తేవే శాంతి శాంతి శాంతి" అనే పాటను పెట్టాను. వాళ్ళ టేప్ రికార్డులో సాజన్ పాట స్టాపైంది. వాల్యూమ్ పెంచి "నా కళ్ళు చెబుతున్నాయి నిను ప్రేమించానని" పాట పెట్టింది. అలా ఆ రోజు పాటలతో పోటీపడి ఒకరి భావాలు మరొకరికి తెలుపుకున్నాము. తర్వాత ఆమె ఊరి కెళ్ళి పోయింది. నేనూ మామూలుగానే కాలేజికి వెళుతున్నా. మూడు నెలలు గడిచి పోయాయి. వారానికి నాలుగు లవ్ లెటర్స్ అందుతుండేవి. ఆ రోజు కూడా లెటర్ వచ్చింది. విప్పి చూశాను. కానీ అది ప్రేమ లేఖ కాదు శుభలేఖ. నా శాంతికి పెళ్ళట. నాతో కాదు వేరెవరితోనో. ఆ పెళ్ళికి నేను వెళ్ళాలట. నాకు భూమి ఆకాశం తల్లక్రిందులైనట్లుగా వుంది. నేనిప్పుడు బాధపడుతూంది పందెం ఓడిపోయినందుకు కాదు. నిజంగా నిజంగా ఇంతకాలం మా ప్రేమ ఉత్త మాటల వరకు చూపుల వరకు ముద్దుల వరకే పరిమితమా...మా ప్రేమకు పెళ్ళి అర్హత లేదా? మా ఫ్రెండ్స్ అన్నట్లుగానే వాళ్ళ మాటలు అప్పుడు నా చెవుల్లో మార్మోగిపోయాయి. వాళ్ళ కళ్ళు నేను తెరిపించటం అలా వుంచితే వాళ్ళే నా కళ్ళు తెరిపించారు.

వాళ్ళ మాటలు నిజమేనేమో అని ఇప్పటికీ అనుకుంటూనే వున్నాను. వాళ్ళ మాటలు నా అంతరంగంలో అతుక్కుపోయాయి.

"ప్రేమ ఉత్త మాటల దండ

మిత్రులే నిజమైన అండ"

* * *

కోరమాండల్
సిమెంట్స్ లిమిటెడ్ వారి
భీమ సిమెంట్